TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ


తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 184 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.29.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మున్సిపోల్స్ హీట్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. తొలిరోజు దాదాపు 900 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే ఏపార్టీ కూడా ఇప్పటి వరకు తమ అభ్యర్థుల్ని ప్రకటించలేదు. ఆశావహులంతా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీనికి ఇక రెండు రోజులే గడువు ఉంది. 'పుర' పోరు మొత్తం 15రోజుల్లో ముగియనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో రాజకీయ వేడి రాజుకుంది. కానీ ప్రధాన పార్టీలన్నీ ఏదో ఒక అంతర్గత సమస్యతో ఇబ్బంది పడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్‌పార్టీకి అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. ఆపార్టీని ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకోవడానికి వెళ్లారు. దావోస్ వాణిజ్య సదస్సుకు వెళ్లిన ఆయన అటునుంచి అటే అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారి చదువుకుంటున్నారు.




పుర పోరులో నామినేషన్ల దాఖలుకు ఈనెల 30 తుది గడువు. సీఎం రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి2వ తేదీ రాష్ట్రానికి వస్తారు. ఈ దశలో అభ్యర్థుల ఎంపికపై పీసీసీ కసరత్తు చేస్తున్నది. జిల్లా ఇంచార్జి మంత్రులు ఆశావహులతో చర్చలు జరుపుతున్నారు. కీలకమైన మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో లేకపోవడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తుంది. అసెంబ్లీ ఉప ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో బాధ్యతలు నెత్తికెత్తుకున్న ఆయన మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ దూరాన్ని ఎందుకు పాటిస్తున్నారనే విషయం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యం పెరిగిందనే విమర్శకుల మాటలకు చెక్‌పెట్టేందుకు పురపోరులో ఆయన తన జోక్యాన్ని స్వచ్ఛందంగా తగ్గించు కుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఎన్నికల్లో అధికారపార్టీకి ఆశించిన ఫలితాలు రాకుంటే రేవంత్‌రెడ్డి చరిష్మా తగ్గిందనే ప్రచారం జరిగే అవకాశాలు లేకపోలేదు. ఆయన దావోస్, అమెరికా వెళ్తూ ప్రతిపక్ష బీఆర్‌ఎస్‌పార్టీకి కంటిమీద కునుకు లేకుండా ప్లాన్ చేసి వెళ్లారు.

అసెంబ్లీలో ఆపార్టీ ఉపనేత టీ హరీశ్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ ఎంపీ సంతోశ్‌రావు సహా ఒకరి తర్వాత మరొకరిని 'సిట్' విచారణకు పిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీకి అదే పెద్ద టాస్క్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించే పరిస్థితులు లేకుండా చేశారనే ప్రచారం జరుగుతున్నది. ఇక బీజేపీ పరిస్థితి ముందునుయ్యి, వెనుక గొయ్యి లెక్క తయారైంది. ఆపార్టీలో ఆశావహుల సంఖ్య పెరిగి, అంతర్గత కలహాలకు దారితీస్తున్నది. అనేక మున్సిపాల్టీల్లో స్థానిక ఎంపీలు జోక్యం చేసుకొని, తాము సిఫార్సు చేసిన వారికే పార్టీ టిక్కెట్ ఇవ్వాలని ప్రతిపాదనలు చేస్తున్నారు. దీనితో క్షేత్రస్థాయిలో ఆధిపత్యపోరు పీక్ స్టేజికి చేరింది. ఆపార్టీ కూడా ఇప్పటి వరకు తమ అభ్యర్థుల్ని ప్రకటించలేదు. నామినేషన్ల దాఖలుకు ఇక రెండ్రోజుల మాత్రమే గడువు ఉండటంతో అన్ని పార్టీలు హడావిడిలోనే ఉన్నాయి.

ఆశావహుల ప్రదక్షిణాలు

పుర పోరులో బరిలోకి దిగేందుకు ఆశావహులంతా ఆయా పార్టీల నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో తామే ఫలానా పార్టీ అభ్యర్థులమని స్వీయ ప్రచారం చేసుకుంటున్నారు. ఆయాపార్టీల అగ్రనేతలతో దిగిన ఫోటోలను పోస్ట్ చేస్తున్నారు. ఓటర్ల జాబితాలను కులాలవారీగా వర్గీకరిం

## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కన్నుమూత



పూనే : అమృత్ తెలంగాణ:మహారాష్ట్రలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) దుర్మరణం పాలయ్యారు. ఆయనతో పాటు విమానంలో ప్రయాణించిన మరో నలుగురు వ్యక్తులు కూడా చనిపోయారు. వీరు ప్రయాణిస్తున్న వీఎస్‌ఆర్ వెంచర్స్ సంస్థ (ఢిల్లీ)కు చెందిన లియర్‌జెట్-46 విమానం పూనే జిల్లాలోని బారామతి సమీపంలో కుప్పకూలిపోయింది. విమాన రాడార్ అందించిన డేటా ప్రకారం...ఉదయం 8.10 గంటలకు ఈ విమానం ముంబయిలో బయలుదేరింది. ఆ తర్వాత 8.45 గంటలకు రాడార్ నుంచి అదృశ్యమైంది. దట్టంగా మంచు కమ్ముకోవడంతో రన్‌వే సమీపంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ తొలుత సమాచారం ఇచ్చాడు. బారామతి విమానాశ్రయంలో విమానాన్ని దింపేందుకు పైలట్ ప్రయత్నించగా అది కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. నాలుగైదు పేలుడు శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా ప్రమాద వార్త తెలియగానే ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే, అజిత్ సతీమణి సునేత్ర, కుమారుడు పార్థ్ భౌతికకాయాన్ని తరలించిన ఆస్పత్రికి వెళ్లారు.

## ఖమ్మంలో పేదల ఇండ్లు కూల్చివేత

ఖమ్మం అమృత్ తెలంగాణ:నగరంలో రోడ్డు విస్తరణ పేదలను నిరాశ్రయులను చేస్తోంది. పేద ప్రజల ఇండ్లను తొలగించి వారిని రోడ్డుపాలు చేస్తోంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా భారీగా పోలీసు బందోబస్తు మధ్య బుధవారం ఇండ్లను కూల్చేశారు. అడ్డుకున్న స్థానికులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. పేదలకు అండగా నిలుస్తున్న సీపీఐ(ఎం) నాయకులపై నిర్బంధం ప్రయోగించారు. హౌస్ అరెస్టు చేశారు. నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో గల ప్రకాశ్‌నగర్ రోడ్డు విస్తరణ అవసరం లేకపోయినా కార్పొరేటర్ల భర్తలు కమీషన్ల కోసమే దీనిని చేయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజాభీష్టం మేరకే రోడ్డు విస్తరణ ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజలకు హామీ ఇచ్చినా, పెత్తనం చెలాయిస్తున్న కార్పొరేటర్ల భర్తలు మంత్రి హామీని సైతం లెక్కచేయడం లేదన్న ఆరోపణలున్నాయి. ఖమ్మం నగరంలోని 17, 28, 29, 30, 31 డివిజన్లలో గల సుందరయ్య నగర్, శ్రీనివాస నగర్, ప్రకాశ్ నగర్, పంపింగ్ వెల్ రోడ్ ప్రాంతాల్లో రోడ్డు విస్తరణకు అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, ప్రస్తుతం వున్న 30 అడుగుల రోడ్డు ఈ ప్రాంతాల్లో సరిపోతుందని, మట్టి రోడ్డుపై సీసీ రోడ్డు నిర్మిస్తే సరిపోతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు చెబుతున్నట్టు 100, 70, 80 అడుగుల రోడ్డు అవసరం లేదంటున్నారు. అయినప్పటికీ బుధవారం 28వ డివిజన్ పరిధిలోని ప్రకాశ్‌నగర్ ప్రాంతంలో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీసు బందోబస్తు మధ్య ఇండ్లను కూల్చేశారు.

## దీర్ఘకాలిక స్థిరత్వం అవసరం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కేంద్రం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌కు సమయం సమీపిస్తున్నది. ఈ తరుణంలో పలు రంగాలనుంచి అనేక డిమాండ్లు, సూచనలు వినిపిస్తున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వ్యవసాయ రంగంలోనూ పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యసాయం, పోషణ, ఎరువుల రంగాలకు చెందిన పరిశ్రమల నిపుణులు, రైతులు కూడా ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూనే పలు సూచనలు చేస్తున్నారు. వ్యవసాయ రంగం విషయంలో తాత్కాలిక ఉత్పత్తి పెంపుపై మాత్రమే కాకుండా.. దీర్ఘకాలిక స్థిరత్వం, పోషక భద్రత, ఆహార భద్రతపై దృష్టి పెట్టే విధానాలు అవసరం అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

హామీలకు విరుద్ధంగా మోడీ సర్కారు తీరు

తాత్కాలిక ఉత్పత్తి గణాంకాల పెంపును అభివృద్ధిగా చూపిస్తున్న మోడీ ప్రభుత్వం.. భారత వ్యవసాయం రంగంలో ఉన్న మౌలిక సమస్యలను పక్కన పెట్టిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్థిరమైన వ్యవసాయం, పోషక భద్రత, పరిశోధన-అభివృద్ధి వంటి కీలక రంగాల్లో దీర్ఘకాలిక దృష్టి లేకపోవడం వల్ల రైతులు, వినియోగదారులు.. ఇద్దరూ నష్టపోతున్నారని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఎరువులు, పెస్టిసైడ్లపై అధిక జీఎస్టీ భారాన్ని కొనసాగించడం, మరోవైపు రైతుల ఆదాయాలు స్థిరంగా పడిపోతున్న పరిస్థితి ప్రభుత్వ విధానాల అసమతుల్యతను స్పష్టంగా చూపుతోందని అంటున్నారు.

వ్యవసాయాన్ని 'వృద్ధి ఇంజిన్'గా ప్రచారం చేసినప్పటికీ.. పరిశోధనాభివృద్ధిపై 0.7 శాతమే ఖర్చు చేయడం ప్రభుత్వ హామీలకు విరుద్ధంగా ఉందని విమర్శకులు అంటున్నారు. దేశీయ తయారీని ప్రోత్సహిస్తామంటూ చెప్తున్నా... జీవ ఎరువులు, బయో పెస్టిసైడ్ల వంటి రంగాలను ఇంకా పూర్తిస్థాయిలో ప్రోత్సాహక విధానాల్లోకి తీసుకురాలేదన్న ఆరోపణలు ఉన్నాయి. మొత్తంగా మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రచార గణాంకాలకే పరిమితం చేసి, స్థిరత్వం, పోషణ, శాస్త్రీయ ఆవిష్కరణల వంటి భవిష్యత్తు అవసరాలను విస్మరిస్తోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

పోషకాహార లోపాన్ని నివారించే




చర్యలు చేపట్టాలి

బెటర్ న్యూట్రీషన్ సహ వ్యవస్థాపకులు ప్రతీక్ రస్తోగి మాట్లాడుతూ... భారత్‌లో పోషకాహార లోపం, దాగి ఉన్న ఆకలి వంటివి పెద్ద సమస్యలుగా ఉన్నాయన్నారు. "దేశంలో ఆహారం ఉంది. కానీ అవసరమైన పోషకాలు రోజువారీ ఆహారంలో లేవు" అని ఆయన చెప్పారు. ఐరన్, జింక్ వంటి సూక్ష్మ పోషక లోపాలను నివారించేందుకు బయోఫోర్టిఫైడ్ విత్తనాలు, పోషక కేంద్రిత వ్యవసాయాన్ని జాతీయ విధానంగా మార్చాలని సూచించారు. ఇలా చేస్తే ప్రజారోగ్యం మెరుగవడంతో పాటు రైతులకు కూడా మంచి ధరలు లభిస్తాయని అన్నారు.

బడ్జెట్ ప్రకటనలకే పరిమితం కావద్దు

బడ్జెట్ 2026 అనేకది ప్రకటనలకే పరిమితం కాకుండా రైతులకు ప్రత్యక్ష ప్రయోజనాలు అందించేలా అమలు కావాలని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. సరైన ప్రోత్సాహకాలు, పరిశోధనకు మద్దతు, స్థిరమైన వ్యవసాయ విధానాల ద్వారా భారత వ్యవసాయం మరింత ఆరోగ్యకరంగా, బలంగా, భవిష్యత్తుకు సిద్ధంగా మారుతుందని విశ్వసిస్తున్నాయి.

ఎరువుల రంగానికి సమతుల్య విధానాలు అవసరం

ట్రేడ్‌లింగ్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మెన్ అభిషేక్ వాడేకర్ మాట్లాడుతూ... ఎరువుల రంగంలో ధరలు అందుబాటు, సరఫరా, సాంకేతిక ఆధునీకరణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. దిగుమతి సుంకాల్లో సమతుల్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల, స్థిరమైన సాంకేతికతలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా ప్రపంచ సరఫరా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

పరిశోధన, అభివృద్ధిపై ఖర్చు పెంచాలి

ధనుకా అగ్రిటెక్ చైర్మెన్ డాక్టర్ ఆర్.జి ఆగర్వాల్ మాట్లాడుతూ... భారత్ పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ)పై 0.7 శాతం మాత్రమే ఖర్చు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చైనా, అమెరికా వంటి దేశాల కంటే చాలా తక్కువని చెప్పారు. ప్రయివేటు రంగ పరిశోధనకు పన్ను ప్రోత్సాహకాలు తిరిగి తీసుకురావాలనీ, ప్రభుత్వ-పరిశ్రమ పరిశోధనకు నిధులు పెంచాలని సూచించారు. అలాగే, పెస్టిసైడ్లపై 18 శాతం జీఎస్టీ అన్యాయమనీ, అవి రైతులకు అవసరమైన 'పంట ఔషధాలు' అని వివరించారు. వాటిపై జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.

జీవ ఎరువులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అవసరం

కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఈ సందర్భంలో ఈ రంగానికి చెందిన పలువురు నిపుణుల అభిప్రాయాల ప్రకారం... రాబోయే బడ్జెట్ కీలకమైంది. ఇది దేశీయ తయారీని బలోపేతం చేయడానికి, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడానికి, రైతుల, వినియోగదారులకు లాభదాయకమైన, ఆరోగ్యకరమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడానికి ఒక కీలక అవకాశం. ఐపీఎల్ బయోలాజికల్స్ అధ్యక్షుడు హర్షవర్ధన్ భాగ్‌చంద్కా మాట్లాడుతూ... బయో పెస్టిసైడ్లపై జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించడం స్థిరమైన వ్యవసాయానికి దోహదపడే కీలక నిర్ణయమని అన్నారు. బడ్జెట్ 2026లో జీవ ఎరువులు, జీవ ఉత్పత్తుల వినియోగానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. ఇది రసాయన ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీ భారం కూడా తగ్గిస్తుందని చెప్పారు. అలాగే బయోలాజికల్ ఎరువల పరిశ్రమను ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్(పీఎల్ఐ) పథకంలో చేర్చాలని ఆయన సూచించారు.

## అమెరికాలో మంచు తుపాను బీభత్సం

వాషింగ్టన్ : అమృత్ తెలంగాణ:అమెరికాలో మంచు తుపాను బీభత్సం సృష్టిస్తోంది. ఈ తుపాను ప్రభావంతో భారీగా మంచు కురువడం, గడ్డకట్టే ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఈ తుపాను కారణంగా అమెరికాలోని 14 రాష్ట్రాల్లో 38 మంది మృతి చెందారు. ఈ నెల 23 నుంచి మంచు తుపాను అమెరికాలో తన ప్రభావాన్ని చూపిస్తోంది. భారీగా కురుస్తున్న మంచుతో రాకపోకలు స్థంభించిపో యాయి. భారీ సంఖ్యలో విమానసర్వీసులు రద్దు చేశారు. విద్యుత్‌కు, మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనేక ఇళ్లు మంచులో కూరుకునిపోయాయి. అనేక మంది నిరాశ్రయులయ్యారు. టెన్నెసీస్లోని నాష్‌విల్లేలో సుమారు 7 లక్షల జనాభా ఉండగా, వీరిలో రెండు లక్షల మంది నిరాశ్రయులయ్యారని అంచనా. న్యూయార్క్ నగరంలోనే పది మంది మరణించారు.టెక్సాస్‌లో ముగ్గురు మంచు చెరువులో పడి మరణించారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించేందుకు అధికారులు అన్ని చర్యలూ తీసుకుంటున్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది విరామం లేకుండా పని చేస్తున్నారు. ఫిబ్రవరి 1 వరకూ మంచు తుపాను ప్రభావం చూపిస్తుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మంచు తుపాను గురించి న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ మాట్లాడుతూ నగరంలో గత ఎనిమిదేళ్లలో ఎన్నడూలేనంతగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు.












# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భైంసాలో పర్యటించిన దృశ్యం



మున్సిపల్ అధికారులతో కలెక్టర్

నిర్మల్ జిల్లా జనవరి 28 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా కొనగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి భైంసా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. తొలుత కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి సూచనలు చేశారు. నామినేషన్ వేసే వారికి అవసరమగు తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. అనంతరం వార్డుల వారిగా ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కౌంటర్లు తిరుగుతూ, నామినేషన్ల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల నామినేషన్ల సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ, నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు వివిధ రకాల ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు అవసరమవుతాయని, అధికారులు వారికి అవసరమైన పత్రాలు వెంట వెంటనే అందించాలని సూచించారు. ఈ నామినేషన్ల కేంద్రం తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా, తహసిల్దార్ ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు.



కలెక్టర్ ర్ ను కలిసిన మున్సిపల్ ప్రత్యక అధికారి

నిర్మల్ జిల్లా జనవరి 28 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందించారు. అనంతరం ఇరువురు సమావేశమై, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను చర్చించారు.

# గుస్సాడీ నృత్యంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



గుసాడి ధరించిన అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన విద్యార్థులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి బాలికల క్రీడా, సాంస్కృతిక పోటీలు (స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్--2026) ఉత్సాహంగా సాగాయి. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతికి ప్రతీక అయిన గుస్సాడీ నృత్య బృందంతో కలిసి కలెక్టర్ కొద్దిసేపు నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నెమలి పింఛాలతో అలంకరించిన లయబద్ధమైన నృత్యానికి కలెక్టర్ అడుగులు కలపడంతో ప్రాంగణమంతా కరతాళ ధ్వనులతో మారుమోగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రాంత విద్యార్థినుల్లోని ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





మున్సిపల్ ఎన్నికలపై అధికారులతో సమావేశమైన కలెక్టర్

నిర్మల్ జిల్లా జనవరి 28 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులందరితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో, ఎఆర్వో ల నియామకం పూర్తయిందని అన్నారు. వివిధ దశల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు తగినంత మంది సిబ్బందిని నియమించుకోవడంతో పాటు, వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి సరిపడినన్ని బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకున్నామని అన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి బృందాలు సమర్ధవంతంగా పనిచేయాలని చెప్పారు. సరైన అనుమతి పత్రాలు లేనిదే పరిమితికి మించి నగదు వెంట తీసుకెళ్లడం నిషేధమని, దీనికి అనుగుణంగా ఆయా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని, ఎన్నికల నిర్వహణ, ఫలితాల వెల్లడి తో సహా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈఓ శంకర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజాఉద్దిన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అధికారులకు సూచనలు ఇస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఎస్పీ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం స్థానిక టిటిడిసి (ఐజ) కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సహాయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్?తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు, అవసరమైన పత్రాల సమర్పణపై అభ్యర్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు సహాయ కేంద్రాలు నిరంతరం పనిచేయాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎన్నికల విభాగం సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





: మున్సిపల్ ఎన్నికలపై అధికారులతో కలెక్టర్ పర్య వేక్షణ

నిర్మల్ జిల్లా జనవరి 28 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్, జిల్లా పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు నామినేషన్ దాఖలు ప్రక్రియపై ఎటువంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ సిబ్బంది నివృత్తి చేయాలని తెలిపారు. అనంతరం నామినేషన్ స్వీకరణ కేంద్రాలు పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ దాఖలు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన అన్ని ఫారములు, రిజిస్టర్ లను జాగ్రత్తగా పూరించాలి అని తెలిపారు. అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు నామినేషన్ల స్వీకరణకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ వేసేవారికి సహాయపడాలని అన్నారు. తగినన్ని కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు నామినేషన్లు స్వీకరించే అధికారులతో మాట్లాడుతూ, ఎక్కడకూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ప్రతిరోజు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించాలని తెలిపారు. ఈ నామినేషన్ కేంద్రం తనిఖీలో ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లైన్ మెన్ రాజును సన్మానించిన నాయకులు



ఇబ్రహింపట్నం అమృత్ తెలంగాణ 28 :- జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో విధ్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్న కోలిపాక రాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ లైన్ మైన్ గా జిల్లా విధ్యుత్ శాఖ అదికారి సుదర్శనం చేతులమీదుగా ప్రశంస పత్రం పోందటం పట్ల బుధవారం వేములకుర్తి గ్రామంలో జనసేన, కాంగ్రెస్, బిజెపి లకు చెందిన నాయకులు,గ్రామస్తులు వేరువేరుగా శాలువలతో ఘణంగ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు రాధరపు ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పుప్పాల నాగేశ్,రెడ్డవేన జయ రాజ్,అరె రమేష్, ఇజాపు రాజరెడ్డి,బుర్రి లక్ష్మి నారయణ,రాధరపు దేవదాస్, కారం ఇంద్రయ్య, ఉ సికెల చిన్నయ్య, ఎడిపెల్లి గంగారెడ్డి, నేమురి సాయికుమార్,కోటగిరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి



రాయికల్: అమృత్ తెలంగాణ:పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జెడ్పిసిఈవో (ప్రత్యేక అధికారి) గౌతమ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, సిబ్బంది ఏర్పాట్లు,మౌలిక వసతులపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా,సజావుగా సాగాలని సూచించారు.ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, ఎంపీడీవో బింగి చిరంజీవి,మేనేజర్ వెంకటి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి హెల్ప్ లైన్ ఏర్పాటు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా జనవరి 28 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఫిర్యాదుల స్వీకరణ కొరకు జిల్లాలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. 9100577132 నంబరు ను సంప్రదించడం ద్వారా మున్సిపల్ ఎన్నికలపై ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత కొరకు హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## మెట్పల్లి మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్.




మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 28: ఎన్నికల నియమావాళిని పక్కగా అమలు చేయాలని నామినేషన్ల స్వీకరణ సజావుగా పార్గదర్శకంగా జరిగేలా చూడాలని ఆయన అధికారులకు ఆదేశించారు మొదటి రోజు కావడంతో మందకోడిగా ప్రక్రియ కొనసాగుతుందని రేపటి నుంచి తాకిడి పెరిగే అవకాశం ఉందన్నారు దానికి తగ్గట్టు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ , పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన సెంట్రింగ్ లేబర్ సంఘం సభ్యుడికి ఆర్థిక సహాయం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 28: మెట్పల్లి పట్టణానికి చెందిన బత్తుల మహేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజున మరణించడం జరిగింది అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి తోటి కార్మికుడు చనిపోవడంతో చలించి మెట్టుపల్లి సెంట్రింగ్ లేబర్ సంఘం తరపున అతని భార్య బత్తుల లయకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గద్దల బాలరాజు ఉపాధ్యక్షులు దోమకొండ లక్ష్మణ్, పొట్ట ప్రసాద్, మద్దెల నితిన్, సోమిరెడ్డి ప్రదీప్, కోల ప్రశాంత్, అరిసె రాజేష్, మేకల ఉపేందర్, ఏఐటీయూసీ నాయకులు రామిళ్ళ రాంబాబు,ఎండి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముజ్గి మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మి ను ఆహ్వానించిన ఆలయ అధ్యక్షులు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో ఫిబ్రవరి 1 మరియు 2 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్న ప్రసిద్ధ మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను ఆలయ అధ్యక్షులు మల్లేష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లన్న జాతరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముందని, జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఇందుకు గాను జిల్లా ఎస్పీ, జాతరకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## 30న మండల స్థాయి సీఎం కప్ పోటీలు..

ముధోల్ : అమృత్ తెలంగాణ:ముధోల్ మండలానికి సంబంధించి 2025--26 సంవత్సరానికి గాను మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లవకుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలు ఈనెల 30 వ తేదీన రోజున ఉదయం 9.30 గంటలకు ముధోల్ మండలంలోని జెడ్పీహెచ్?ఎస్ పాఠశాల మైదానంలో జరగనున్నాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఐదు క్లస్టర్ల నుంచి మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులు అందరూ 30వ తేదీ ఉదయం 9 గంటలకు జెడ్పీహెచ్?ఎస్ పాఠశాలలో హాజరై రిపోర్ట్ చేయాలని కోరారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలకు చెందిన ఎంపికైన క్రీడాకారులు తప్పనిసరిగా పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## జమియత్ ఉల్మా కార్యాలయాన్ని ప్రారంభించిన కంది శ్రీనివాస రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న కంది శ్రీనివాస్ రెడ్డి




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ అభివృద్ధికి ప్రజలకు తన సమాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కలగూడ లో నూతనంగా నిర్మించిన జమియత్ ఉల్మా ఎ హింద్ కార్యాలయ భవనాన్ని ఆయన సంస్థ స్టేట్ జనరల్ సెక్రటరీ హాఫీజ్ పీర్ ఖలిఖ్ అహ్మద్ సాబిర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు తన శాయుశక్తులా కృషి చేస్తానన్నారు.పట్టణంలోని స్ట్రీట్ వెండర్స్ సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి తప్పకుండా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు ,ముఫ్తి ఇలియాస్ , ముసద్దిఖుల్ ఖాస్మీ ,జమియత్ ఉల్మా ఎ హింద్ జిల్లా అధ్యక్షుడు అబూబకర్, మంజూర్ అహ్మద్ , షేక్ అహ్మద్ ,మౌలానా అస్లాం మౌలానా అబ్దుల్ అజీజ్ , మాజీ మున్సినల్ వైస్ చైస్ చైర్మన్ జహీర్ రంజానీ , పత్తి ముజ్జు, జిల్లా ఖాజీ నదీముద్దీన్, సాజిద్ ఖాన్, సయ్యద్ అన్సార్ జమియత్ ఉల్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక-సారలమ్మ జాతర ప్రారంభం



ఆలేరు :అమృత్ తెలంగాణ: ఆలేరు పట్టణ శివారులోని సమ్మక-సారలమ్మ మేడారం జాతర బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. డబ్బు చప్పులతో, మేళ తాళాలతో ఊర్లోని పోలిమేర అమ్మవార్లకు ఆలయ కమిటీ సభ్యులు కోళ్లను యాటాలను కోసి జాతర ప్రారంభించారు. సాయంత్రం సారలమ్మల ని, బోయ పూజారులచే ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ సబితా రెడ్డి, కమిటీ అధ్యక్షులు సామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలేరు పట్టణం, పరిసర ప్రాంత ప్రజలకు కొంగు బంగారంగా వెలిసిందని, భక్తులు కోరిన కోరికలు తీర్చుతూ అమ్మవారు దీవెనలు అందజేస్తుందన్నారు.

భక్తులందరికీ మంచి జరుగుతుందనేది, ప్రతి ఒక్కరికి నమ్మకము అని పేర్కొన్నారు. ఆలయం నిర్మించి ఆరు సంవత్సరాలు అవుతుందన్నారు. వెలసి ఆరు సంవత్సరాలయిందని, జాతరకు చుట్టుపక్కల విలేజ్ లో నుంచి భక్తుల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని, అందరూ వచ్చి పండుగలు చేసుకుంటున్నారని, భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారని పేర్కొన్నారు.

జాతర మూడోసారి బ్రహ్మాండంగా జరుపుతున్నమా ని, సాయంత్రం సార్లమ్మ కి తీసుకొస్తామని, సమ్మక్క బుధవారం వస్తుందన్నారు. తేదీ 30న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు, బీర్ల ఆయిలయ, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జాతరకు హాజరవుతారని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో సవిత సమ్మక-సారలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సబితా రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు సమ నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ముత్యాల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ విజయకుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీధర చారి, ట్రెజరర్ శేషాద్రి నీలిమ,కమిటీ సభ్యులు సాంబిరెడ్డి మల్లారెడ్డి, కొత్త రంగారెడ్డి ఇతర కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తులో రాణిస్తారు

ఆదిలాబాద్ .అమృత్ తెలంగాణ: విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని, కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తులో రాణిస్తారని లయన్స్ క్లబ్ ఆఫ్ కింగ్స్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మందఅశోక్ పేర్కొన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ కింగ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొలిపురలో 10వ తరగతి విద్యార్థులకు "ఫైల్స్" ను అందజేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రన్ దేవ్ నగర్ లో 45 మంది విద్యార్థులకు ఫైల్స్ అందజేశారు. "లయన్స్ ఇంటర్నేషనల్" సమాజ సేవయే పరమావధిగా పనిచేస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం లైన్స్ క్లబ్ కింగ్స్ వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. ముఖ్యంగా స్టూడెంట్ కిట్స్, బుక్స్, నోట్ బుక్స్, కంపాస్ బాక్స్, పెన్స్, బెల్ట్, టై, షూస్ ఆరోగ్య పరీక్షలు, వైద్యం కోసం ఆర్థిక సహాయం, క్రీడా పరికరాలు, ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహకారం ఇలా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్, డిస్టిక్ కోఆర్డినేటర్, ఎంజెఎఫ్ రమకాంతరావు రమాకాంత్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడి, తమలాగా సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ భగవాన్దాస్ దుర్గే, సీనియర్ సభ్యులు కరీం అలీ నూరానీ, రంగు ప్రేమ రాజ్ గౌడ్, యాళ్ల ఆనంద్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నయ్యర్ జాన్ ఆరా బేగం, మురళి, బెజ్జంకి రవీంద్ర, శేఖర్, సంజీవరావు, భీమ్రావు రుబీనా, పాండురంగ, కన్య మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మీడియా పాత్ర కీలకం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



రిబ్బన్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఎన్నికలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని వేగంగా, పారదర్శకంగా మీడియాకు అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా మీడియా సెంటర్ కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థుల వివరాలు, నామినేషన్లు, పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపు తదితర ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని అధికారిక సమాచారం ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందజేస్తామని తెలిపారు. డీపీఆర్ఓ విష్ణువర్ధన్ మీడియా సెంటర్ నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను అధికారులకు వివరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, సాధారణ ఎన్నికల పరిశీలకులు డి. హనుమంత్ నాయక్, వ్యయ పరిశీలకురాలు ఎల్. విజయ, మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోథ్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి బాలికల క్రీడా- సాంస్కృతిక వేడుకలు ప్రారంభం



అధికారులకు ప్రజా ప్రతినిధులకు నమస్కారం చేస్తున్న విద్యార్థులు






బెలూన్ ఎగరేస్తున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడా ప్రాంగణం బుధవారం ఉత్సాహంతో కళకళలాడింది. జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్--2026ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల ప్రారంభ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి, ఐక్యతకు ప్రతీకగా ఆకాశంలోకి హైడ్రోజన్ బెలూన్లను ఎగురవేయడంతో క్రీడాకారిణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తితో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణం, లక్ష్య సాధనకు కష్టపడే తత్వం క్రీడల ద్వారానే అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఈ పోటీలను తమ ప్రతిభను చాటుకునే మంచి అవకాశంగా మలచుకోవాలని ఆకాంక్షించారు. సంక్షేమ పాఠశాలల విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడల్లో గెలుపోటములకంటే భాగస్వామ్యమే ముఖ్యమని తెలిపారు. జిల్లా స్థాయి బాలికల ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణకు నిలువెత్తు ఉదాహరణలని అన్నారు. మైదానంలో చూపే పట్టుదల, ఆత్మవిశ్వాసం జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని, బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను అధికారులు శాలువాలతో సన్మానించారు. అలాగే క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. పరుగు పందెంలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలను అందించారు. ప్రారంభోత్సవంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారిణి నందిని, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ కి బిగ్ షాక్

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్
3 సార్లు కౌన్సిలర్ గా గెలుపొందిన రాజేందర్ బీఆర్ఎస్ తీర్థం
ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన నిర్మల్ సీనియర్ కౌన్సిలర్ అన్నయ్యగారి రాజేందర్




కేటీఆర్ తో ఏ ట్రిక్స్ కౌన్సిలర్ రాజేందర్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : నిర్మల్ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా బిజెపి సీనియర్ లీడర్, నిర్మల్ పట్టణంలోని 9వ వార్డు బాగుల వాడకు 3 సార్లు కౌన్సిలర్ గా గెలుపొందిన అన్నయ్యగారి రాజేందర్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు మారుకొండ రాము ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు నిర్మల్ పట్టణానికి, ప్రజలకు చేసిందేమీ లేదని గుర్తించి బీఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు.

## మొదలైన నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 28: తెలంగాణ రాష్ట్ర రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు మెట్ పల్లి మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించబడినది. ఇట్టి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఈరోజు 15 మంది అభ్యర్థులు 17 సెట్ ల నామినేషన్ పత్రాలను సమర్పించినారు. ఈరోజు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మెట్ పల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి తగు సలహాలు సూచనలు చేసినారు. వారి వెంట R.D.O N. శ్రీనివాస్ మరియు M.R.O శ్రీమతి నీత పాల్గొన్నారు. మున్సిపల్ ప్రక్కన ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేయడం జరిగినది. హెల్ప్ డెస్క్ యందు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల పత్రాలు అందించబడును. అలాగే వారికి ఏమైనా సందేహాలు, సలహాలు, సూచనలు ఉన్నట్లయితే వారికి హెల్ప్ డెస్క్ ద్వారా వివరాలు తెలియజేయబడునని మున్సిపల్ కమీషనర్ ౦. మోహన్ తెలిపినారు.

## రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో రాణించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు.



అమృత్ తెలంగాణ మంచిర్యాల ప్రతినిధి విద్యార్థులు రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో రాణించడం జిల్లాకు గర్వకారణం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయుల అసోసియేషన్(ఈ.ఎల్.టి.ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రతిభ చాటారు. జూనియర్ స్థాయి విభాగంలో భవిత, సీనియర్ స్థాయి విభాగంలో సంజన ప్రతిభ చాటగా విద్యార్థులను వారితో పాటు గైడ్ టీచర్లుగా వ్యవహరించిన దైద సరిత, రమేష్, రజినిలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు రాణించడం మరింత మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ బుచ్చన్న విద్యార్థులను అభినందించారు.

## కార్పొరేషన్--మున్సిపాలిటీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేత ఖాయం: మంత్రి జూపల్లి కృష్ణారావు.




మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసానికి విచ్చేసిన మంత్రిని శాలువలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల వ్యూహాలు, జిల్లాలో రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలపై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో పాటు పార్టీ నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి , మంచిర్యాల కార్పొరేషన్‌లోని 60 డివిజన్ స్థానాలు, లక్సెట్టిపేట్ మున్సిపాలిటీలోని 15 కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో మంచి స్పందన ఉందని, అదే ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి కారణమవుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలు పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల మద్దతును పొందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలుస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, పట్టణ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం




ఆలేరు టౌన్ : అమృత్ తెలంగాణ: ఆలేరు మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్పు, మాజీ శాసన సభ్యురాలు, గొంగిడి సునీత , ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం టిఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థుల వివరాలు ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల అభ్యర్థుల జాబితాను బొట్ల పరమేష్, వస్పరి శంకరయ్య, కందుల శంకర్, పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్, మోగులగాని మల్లేష్ ల సమక్షంలో ఆలేరు మాజీ శాసనసభ్యురాలు బొమ్మిడి సునీత మహేందర్ రెడ్డి విడుదల చేశారు. 1 పాకాల మౌనిక హరీష్, 2 మోతే కనకమ్మ వెంకటేష్, 3 యాట శివ, 4. బీజని కళ్యాణి మధు, 5. మొరిగాడి మాధవి వెంకటేష్, 6. రాయపురం శ్రీనివాస్, 7 బింగి లతా రవి, 8 పాశికంటి శ్రీనివాస్, 9. కందుల బాబు, 10 పోరెడ్డి జయ శ్రీనివాస్, 11 పంతం కృష్ణ, 12. మోర్తాల సునీత రమణారెడ్డి గా ప్రకటించారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అన్ని వార్డుల అభ్యర్థులను కచ్చితంగా గెలిపించాలని పార్టీ కార్యకర్తలను ఆమె కోరారు. అభ్యర్థులను సమిష్టి నిర్ణయంతో ప్రకటించామన్నారు. అభ్యర్థుల గెలుపు కొరకు మహిళా విభాగం, యువత ఉద్యమకారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతావిద్యాలయములో స్వపరిపాలన దినోత్సవం..




చండూరు :అమృత్ తెలంగాణ: స్థానిక గీతావిద్యాలయములో బుధవారం స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయుల పాత్రలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ తమ విధులు నిర్వర్తించి విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు అందించే సేవల గొప్పతనం కొనియాడారు. చిన్నారులను అధికారులుగా, అనధికారులుగా ఉపాధ్యాయులుగా చూసి సంతోషంతో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి మాట్లాడుతూ ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మీరు నిర్వర్తించిన విధులు చాలా సంతోషాన్ని ,సంతృప్తిని కలిగించాయని నిజ జీవితంలో మీరందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు విద్యార్థులను ఆశీర్వదించారు. గురువులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజానికి ఉన్నదని తమ గురువుల యొక్క గొప్పదనాన్ని పొగడారు. ఒక్కరోజు ముఖ్యమంత్రిగా పెండెం రాజు ,డిప్యూటీ సీఎం గా గండూరి చరణ్, బోడ కృష్ణవేణి, హోం మినిస్టర్ గా సంగెపు అక్షయ, విద్యాశాఖ మంత్రిగా తేలుకుంట్ల లహరి, ఆర్థిక శాఖ మంత్రిగా మట్టపల్లి గణేష్, క్రీడా శాఖ మంత్రిగా కంబాలపల్లి రాకేష్, ఆరోగ్యశాఖ మంత్రిగా సిలువేరు ఉదయశ్రీ, అడవులు ,

## రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడిస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

## ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?




రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

## అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆవె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com